కర్నూలు | నంద్యాల
వార్త
8 జూన్ , 2023 గురువారం, పేజీలు 4

# అటవీ భూములను సంరక్షించండి

## నగర వనాలను అభివృద్ధి పరచండి - జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

**కర్నూలు, జూన్ 07, ప్రభాతవార్త :** అటవీ భూముల సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో డిస్ట్రిక్ట్ లెవెల్ ఫారెస్ట్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు..సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన భూములు ఎవరైనా ఆక్రమించుకుని ఉంటే, వాటిని తహసిల్దార్ ల తో కలిసి పరిశీలించి సర్వే చేయించాలని కలెక్టర్ డిఎఫ్ఓ శివశంకర్ రెడ్డి ని ఆదేశించారు. నగరానికి సంబంధించిన గార్గేయపురం, విజయ వనము (పుల్లయ్య పార్క్)లలో ప్రజలకు ఉపయోగపడేలా వాకింగ్ ట్రాక్, సైకిల్ ట్రాక్, వంటివి ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సామాజిక వన విభాగము ద్వారా లక్ష మొక్కలు నాటేందుకు తగిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆదోని, ఆలూరు, తుంగభద్ర తదితర ప్రాంతాలలో, జింకలు, కృష్ణ జింకలు, రైతుల యొక్క పంట పొలాలను నాశనం చేస్తున్నాయని వాటిని సంరక్షించి జింకల పార్క్ ను తుంగభద్ర ప్రాంతంలో ఏర్పాటు చేయుటకు దాదాపు 20 కోట్ల రూపాయల వ్యయంతో ప్రాజెక్టును సిద్ధం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అటవీ శాఖ అధికారి వివరించారు. అలాగే విజయవనం లో కూడా 10 కోట్ల రూపాయల విలువగల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపించామని, అలాగే



2లో

కోటేకల్లు బీటు పరిధిలో ఆదోని - ఎమ్మిగనూరు మధ్య 2 కోట్ల రూపాయల తో నగరవనం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని వివరించారు.. హైదరాబాదులోని పాలపిట్ట ఫారెస్ట్ తరహాలో మన జిల్లాలో కూడా అటవీ శాఖ ఆధ్వర్యంలో చక్కటి పర్యటక కేంద్రాలను ఏర్పాటు చేయాలని, అవసరమైతే డిఎఫ్ఓ ఒకసారి హైదరాబాద్ వెళ్లి పాలపిట్ట ఫారెస్ట్ ను సందర్శించి రావాలని కలెక్టర్ ఆదేశించారు..

# రెండు రోజుల్లో రుతుపవనాలు

**కర్నూలు, జూన్ 7, ప్రభాతవార్త :**

దేశంలో అత్యధిక వర్షపా తానికి కారణమయ్యే నైరుతి రుతపవనాలు రెండు రోజులలో దేశంలోకి ప్రవేశిస్తాయని వాతవరణ శాఖ అంచనా వేస్తోంది. సాధరణంగా రుతుపవనాలతో వచ్చే తొలకరులతో ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుంది. కాని ఈ ఏడాది ఇప్పటికే దుక్కులు పూర్తయ్యాయి. తుఫాన్ల కారణంగా కురిసిన వర్షాలతో కొన్ని ప్రాంతాలలో విత్తనాలు చల్లి ఖరీఫ్ సాగు ప్రారంభించారు. ఇక నైరుతి రుతుపవనాలు కూడా దేశంలోకి ప్రవేశించనుండటం తో వర్షాకాలం ప్రారంభమవుతుంది. నాలుగు నెలల పాటు నైరుతి రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కురుస్తాయి. ఏది ఏమైనా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని చెప్పవచ్చు. ప్రతి ఏడాది జూన్ మొదటి లేదా రెండవ వారంలో తొలకరులు కురుస్తే అప్పడు ఖరీఫ్ ప్రారంభమవుతుంది. ఈ దఫా తుఫాన్‌ల కారణంగా వర్షాలు కురియడంతో ఖరీఫ్ ప్రారంభించారు. కాగా ఇప్పటికి కూడా నైరుతి రుతుపవనాలు రాకపై స్పష్టత లేదు. వాతవరణ శాఖ అంచనాలు ఇప్పటికే తప్పాయి. తాజాగా రెండు రోజులలో రుతుపవనాలు కేరలను తాకుతాయని ఆపై నాలుగు రోజులలో ఆంధ్ర ప్రదేశ్‌లో విస్తరిస్తాయంటున్నారు. ఆ మేరకు శుక్రవారం రుతుపవనాలు భారత్‌లోకి వస్తాయి. ఆదివారం కేరళ తీరాన్ని తాకుతాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ప్రకటించింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల రాకలో జాప్యం ఏర్పడింది. సాధారణంగా ప్రతి సీజన్‌లోనూ జూన్ 1వ తేదీ నాటికి క్రమం తప్పకుండా కేరళ వద్ద తీరాన్ని తాకుతుంటాయి నైరుతి రుతుపవనాలు. నాలుగైదు రోజుల్లోనే విస్తరిస్తుంటాయి. ఈ సారి మాత్రం దీనికి భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. నైరుతి రుతుపవనాల రాకలో తీవ్ర జాప్యం ఏర్పడింది. దీనికి కారణాలు లేకపోలేదు. అయిదు సంవత్సరాల్లో నమోదైన నైరుతి రుతు పవనాల కదలికలను పరిగణనలోకి తీసుకుంటే- 2018లో మే 29, 2019లో జూన్ 8, 2010లో జూన్ 1, 2022లో జూన్ 3వ తేదీన అవి కేరళ తీరాన్ని తాకాయి. ఇప్పుడు- 5వ తేదీ వచ్చిన వాటి జాడ కనిపించట్లేదు. భారత వాతావరణ కేంద్రం ముందుగా వేసిన అంచనాల ప్రకారం.. ఈ నెల 4వ తేదీ అంటే ఆదివారం నాటికే రుతు పవనాలు కేరళ తీరాన్ని తాకాల్సి ఉంది. ఈ అంచనా తప్పింది. సోమవారం కూడా రుతు పవనాల జాడ కనిపించలేదు. 7వ తేదీ వరకు అవి కేరళ తీరాన్ని తాకకపోవచ్చంటూ వాతావరణ కేంద్రం అభిప్రాయపడింది. దీని ఫలితంగా- రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షిణాదిన ఎండ తీవ్రత ఎక్కడే గానీ తగ్గట్లేదు. కేరళ తీరం వైపుగా రుతు పవనాల కదలికలు స్తంభించిపోవడానికి కారణాలను వెల్లడించింది వాతావరణ కేంద్రం. ఇప్పుడు రుతు పవనాలపై తాజా అప్‌డేట్ ఇచ్చింది వాతావరణ కేంద్రం. మరో 48 గంటల్లో నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకుతాయని వెల్లడించింది. రుతుపవనాల కదలికలకు అనుకూల వాతావరణం నెలకొని ఉందని పేర్కొంది. అరేబియా సముద్రం ఆగ్నేయ ప్రాంతం, లక్షద్వీప్, కేరళ తీరంలోని అనేక ప్రాంతాల్లో దట్టమైన మేఘాలు అలముకున్నాయని, పశ్చిమం నుంచి ఈదురుగాలులు వీస్తోన్నాయని వివరించింది. అలాగే- అరేబియా సముద్రం దక్షిణం వైపు నుంచి పడమటి దిశగా గాలులు వీయడం, ట్రోపోస్పిరిక్ స్థాయి వరకు పశ్చిమ వైపు నుంచి గాలులు వీస్తోండటం వల్ల నైరుతి రుతుపవనాలు పురోగమించడానికి దోహదం చేస్తోన్నాయిన వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ 48 గంటల వ్యవధిలో అరేబియా సముద్రం ఆగ్నేయ ప్రాంతంతో పాటు లక్షద్వీప్, కేరళ తీరంలో మేఘాలు మరింత దట్టంగా అలముకునే అవకాశం లేకపోలేదని తెలిపింది. తీరాన్ని తాకిన కొద్ది రోజుల్లోనే మిగిలిన రాష్ట్రాలకు విస్తరిస్తాయని పేర్కొంది. తీర ప్రాంత జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు సైతం పడుతున్నాయి. ఈ నెల 9వ తేదీ నుంచి వర్షాల తీవ్రత పెరుగుతుందని అంచనా వేసింది.




## బోసి నవ్వులు మూగబోయాయి..

- విరేచనాలతో చిన్నారి మృతి..
- తల్లిదండ్రులకు కడుపుకోత..



**కోసిగి, జూన్ 7, ప్రభాతవార్త :** వారి కళ్లేదుగే ఆనందంతో గంతులు వేస్తున్న ఆ చిన్నారి బోసి నవ్వులు మూగబోయాయి.. కేవలం విరేచాలతో వైశాల్య అనే సంవత్సరం చిన్నారి బుధవారం మృతి చెందడంతో తల్లిదండ్రులకు కడపుకోతగా మిగిలింది.. వారి ఇంట రోధనలు మిన్నంటాయి.. వివరాలను పరిశీలిస్తే.. కోసిగి గ్రామంలోని భీరప్ప గుడి ఆవరణంలో నివాసముంటున్న అయ్యప్ప, నరసమ్మలకు నలుగురు సంతానం వీరిలో వైశాల్య సంవత్సరం పాప.. కాగా ఈ చిన్నారిని వారు అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న ఆ చిన్నతల్లికి విరేచాలు అయ్యాయి.. ఒక రోజు అయ్యాయి.. మట్టిలో ఆడుకుంటుంది కదా మట్టి చేతులు నోటిలో పెట్టుకుంటుంది అందుకే విరేచనాలు అయ్యాయని తల్లిదండ్రులు భావించారు.. కానీ రెండోరోజు అధికంగా విరేచాలు కావడంతో కోసిగిలోని ప్రైవేట్ వైద్యుని దగ్గర చూపించారు.. పరిస్థితి దారుణంగా తయారైంది.. దీంతో మెరుగైన చికిత్స కోసం ఆదోనికి తీసుకెళ్లారు..అయితే అక్కడా కూడా పరిస్థితి చేయి జారిపోయింది.. విరేచనాలు అధికం కావడంతో మృతి చెందిందని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు..చిన్నారి విరేచనాలు కావడంతో శరీరంలో శక్తి కోల్పోయి మృతి చెందినట్లు తెలుస్తోంది..చిన్నారి మృతితో వారి ఇంటి రోధనలు మిన్నంటాయి.. సరైన సమయంలో వైద్యాధికారులు వైద్యం అందించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు.. ముఖ్యంగా గ్రామంలోని పలు వీధుల్లో ఆశావర్కర్లు ఇంటింటికి వెళ్లి వైద్యం అందించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.. మృతి చెందిన ఈ చిన్నారికి వ్యాధి నిరోధక టీకాలు, వైద్యం అందించి ఉంటే పరిస్థితి ఇలా దాపురించేది కాదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

## నెల 12లోగా నాడు నేడు పనులు పూర్తి చేయాలి : కలెక్టరు



**నంద్యాల, జూన్ 7 ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన నాడు నేడు పనులు ఈ నెల 12వ తేది లోగా పూర్తి చేయాలిన జిల్లా కలెక్టరు మనజీర జిలాని చెప్పారు. బుదవారము నాడు నేడు పనులపై అదికారులతో సమీక్ష నిర్వహించారు ఈసందర్భముగా అయన మాట్లాడుతూ నాడు నేడు 8రకాల పనులు అప్పగించామని వాటిని ఇంత వరకు పూర్తి చేయలేదని ఈనెల 12 లోపల పూర్తి చేయాలని దేశాలు జారీ చేశారు., ప్రభుత్వం పాఠశాల్లో చేపట్టిన పనులు ఈనెల 12 వ తేది చేయాలని ఇంజనీర్లకు అదేశాలు జారీ చేశారు. ముఖ్యంగ నందికోట్కూరు మండలంలోని అత్యంత తక్కువగా ప్రగతి చూపిన పంచాయితీ రాజ్ ఎఈకి షోకాస్ నోటీసు జారీ చేయాలని కలెక్టరు అదేశించారు పెద్ద చిన్న మరమ్మత్తులు కిచెన్ షెడ్ రూఫ్‌సీలింగు లైట్లతో విద్యుతత్‌దీకరణ ప్యాన్ ట్యూబ్‌లైట్లుతాగు నీటి సరఫరా విద్యార్థులు సిబ్బందికి కోసం ఫర్నిచర్ పాటశాలకు పెయింటింగ అకుపచ్చ సుద్దబోర్డులు తదితర పనులు వేగవంతము చేసి పూర్తి చేయాలన్నారు. స్థానిక సమస్యలున్నా జూపాడుబంగ్లా తదితర మండల్లో పంచాయితీరాజ్ ఇంజనీర్లు ప్రత్యేక శ్రర్ద తీసుకుఎని సమస్యలను పరిస్కారించుకుని పనునలు వేగవంతము చేయాలిని కలెక్టరు సూచించారు. జగనన్న కానుక కిట్ల నాన్యతపై అన్నిప మండలాల నుండి కలెక్టరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈనెల 11వ తేది సాయంత్రములోగా అన్న ప్రభుత్వ పాటశాలలకు విద్యాకానుక కిట్లు సరఫరా చేయాలిని అదేశాలు జారీ చేశారు.

## మాట ఇచ్చారు.చేసి చూపించారు

- 10117 వేల కాంట్రాక్టు ఉద్యోగుల మోములో చిరునవ్వు
- జిల్లా కేంద్రాల్లో హెచ్‌అర్‌ఎ16శాతము
- మరో మారు ప్రతిపక్షాలను టెక్షన్‌లోకి నెట్టిన సియం

**నంద్యాల,జూన్ 7,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల బ్రతుకులను గాలికి వదిలారనే అపఖ్యాతిని మూటకట్టుకున్న వైసిపి ప్రభుత్వం ఎట్టకేలకు క్యాబినెట్ మీటింగులో వారికి తీపికబురు చెప్పింది.,వివరాలలోకి వెళ్లితే రాష్ట్ర క్యాబినెట్ మీటింగు 7వ తేది అంటు అ ందరు ఉత్కంఠముగా ఎదురు చూశారు. అసెంబ్లీ రద్దు చేస్తాడనే వాదనలు బలంగా వినిపించారు.దీనిని పటాపంచలు చేస్తు ముందస్తు ఎన్నికల మాటకు పాతర వేశారు. ఏకంగా షెడ్యూలు ప్రకారమే ఎన్నికలు జరుగాతాయనిఈ 9 నెలలు మీరంతా కష్టపడి పని చేయండి మిగాతా విషయాలను నేనుచూసుకుంటానని సియం తెల్చి చెప్పారు.దీనితో గత 10 రోజులుగా అన్ని యూటీబ్ ఛానల స్, మిగతలా చానల్స్ చేస్తు హడావుడికి పాత్ర వేసినట్లు అయింది.అయితే గత పాదయాత్రలో జగన్ చెప్పిన మాట ప్రకారము సిపియస్ రద్దు చేయాలని ఇప్పటికే 4సంవత్సరాల అరు మాసాలు అయిందని ఉద్యోగులు రోడ్డు ఎక్కి దర్నాలు రాస్తారోకోలు చేస్తున్నానే ఉన్నారు. కాని 4సంవత్సరాల పాటు వారి అరుపులను వింటునే ఉన్న సియం ఉన్నటుండి 7వ తేదిన కా ్యబినెట్‌లో సిపియస్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడముతో ఉద్యోగుల్లో అనందము వెల్లువిరిసింది.సిపియస్ స్థానములో కొత్తగ జిపిస్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.12వ పిఅర్‌సిని ప్రకటించారు.దీనితో ఉద్యోగులో మళ్లి సియంజగన్‌కు జేజేలు కొట్టుతున్నారు.అలాగే డిఎతో పాటు జిల్లా కేంద్రాల్లో ఉన్న ఉద్యోగులకు 16శాతము హేఅర్‌ఓ ఇస్తున్నట్లు ప్రకటించారు. దీనితో పాటు అమ్మవడి నిదులకు, విద్యాదీవెన నిదులకు క్యాబినెట్ అమోదము చెప్పాంది. అలాగే అతిముఖ్యమైన దానిలోరాష్ట్రంలో ఉన్న 10117 మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీరిస్తు ప్రభుత్వం ఉద్యోగులుగా చేశారు.ఇందులో 2014జూన్ 2 నాటికి 5సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి కాంట్రాక్టు ఉద్యోగి కూడా ఇక నుండి ప్రభుత్వంఉదో ్యగులే అంటు ప్రకటించారు. వాటితో వివిద శాఖలో ఖాళీగా ఉన్న 6840 కొత్త పోస్టులను భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. అలాగే గ్రూపు 1, గ్రూపు 2 పరీక్షలకు లైన్‌క్లియన్ చేశారు.అలాగే 20118 మెడికల్ సీట్లకు క్యాబినెట్ అమోదము చెప్పింది.సిపియస్ రద్దు జిపియస్ ఏర్పాటుతో ఉద్యోగుల పదవీ కాలంలో ఎంత జీతము తీసుకుంటున్నారో అందులో 50శాతము రిటైెండ్ అయిన పిదప తీసుకోవడానికి వీలుగా అమోదము తెలిపింది.అలాగే ప్రతి మండల కేంద్రములో రెండు జూనియర్ కాలేజిల ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు.అలాగే కొత్తడిఎకు కూడా అమోదము తెలిపింది.మొత్తం మీద ఎన్నికలు ఇక 9 నెలల కాలము ఉండగా ఉద్యోగులకు వల వేసిందని చర్చసాగుతుంది.

2లో

## రూ.20 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైనేజి ప్రారంభం -ఎమ్మెల్యే శిల్పా

**నంద్యాల క్రైం, జూన్ 7, ప్రభాతవార్త :** నంద్యాలలో 17వ వార్డులో బుధవారం ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్ని సాతోకలిసి విశ్వనగర్‌లో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. గడప గడపకు మనప్రభుత్వం ద్వారా నూతన రోడ్లు, డ్రైనేజీ కాల్వలు ప్రతిష్టాత్మకంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజి కాల్వలు పాడైపోయినా మరమ్మత్తు పనులు శరవేగంగా నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. వైస్ చైర్మన్ గంగిశెట్టి, పాంషావలి, ఆ వార్డు ఇంచార్జీ సుబ్బరాయుడు, బెస్త కార్పొరేషన్ డైరెక్టరు చంద్రశేఖర్, జాకీర్ ఉశేన్, మున్సిపల్ కమిషనరు రవిచంద్రకిశోర్‌రెడ్డి, మురళీ, వైసీపీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## పేదలకు అండగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం



**ఆదోనిలీగల్, జూన్07, ప్రభాతవార్త ;** పేదల ప్రభుత్వం వైఎస్సార్సీపీ ప్రభుత్వమని, పేదల సంక్షేమం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం బాధితా కుటుంబానికి ఆపరేషన్ నిమిత్తం ఎస్‌ఓసీ కింద రూ.2 లక్షలు చెక్కును అందజేశారు. తన స్వగృహంలో ఆపరేషన్ బాధితా కుటుంబానికి చెక్కును అందజేసినట్లు చెప్పారు. హనుమాన్‌నగర్‌కు చెందిన ఉరుకుంద రక్తనాళాలు బ్లాక్ అయ్యాయన్నారు. హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రి డాక్టర్ల ఆదేశాల మేరకు చికిత్స నిమిత్తం ప్రభుత్వం తరపున సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా రూ.2 లక్షలు రావడం హర్షణీయమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆదోని అభివృద్ధే తమ ధ్యేయమని చెప్పపరు. ఈ కార్యక్రమంలో అంబన్న, వైసీపీ నాయకులు చంద్రకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాద మృతులకు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

**వెలుగోడు,జూన్ 7,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గ పరిధిలోని వెలుగోడు, బండి ఆత్మకూరు గ్రామాలకు చెందిన ఐదు మంది కర్ణాటక రాష్ట్రం గుల్బార్గ జిల్లా యాదగిరి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మతి చెందారు. బుధవారం శ్రీశైలం నియోజకవర్గం టిడిపి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మృత దేహాలను సందర్శించి ఘనంగా నివాళీలు అర్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగనావ్వాడీ కార్యకర్తను హత్య చేసిన
# కొండలరావును అరెస్టు చేయాలి



**కొత్తపల్లి,జూన్ 7,ప్రభాతవార్త:** అంగన్వాడీ కార్యకర్త హనుమాయమ్మను అతి కిరాతంగా ట్రాక్టర్‌తో తొక్కించి హత్య చేసిన వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండలరావును వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు హరిత, నాగమణి, రాజమ్మ డిమాండ్ చేశారు. బుధవారం డిప్యూటి తహసిల్దార్ పెద్దన్నకు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు పేద ప్రజలకు గర్భిణీలకు సేవలు అంధిస్తున్న అంగన్వాడీలపై దాడులు చేసి హత్యకు పాల్పడడం పిరికి పందల చర్యల అని ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠినమమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. హనుమాయమ్మ కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు మరియమ్మ, సునీత, పద్మావతి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూములను సంంక్షించండి

**(మొదటి పేజీ తరువాయి)** ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, కర్నూలు ఆర్డిఓ హరిప్రసాద్, జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ శివశంకర్ రెడ్డి, డిఎస్పి రాజశేఖర్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు సూర్యచంద్రరాజు, శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ ఏడి బాలవర్ధిరాజు, ల్యాండ్ సర్వే ఏడి శ్రీరామ్మోహన్, డ్వామా ఏపీడి సలీంభాష, తదితరులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చారు.చేసి చూపించారు

**(మొదటి పేజీ తరువాయి)** 4పంవత్సరాల పాటు గుర్తుకు రాని ఉద్యోగులు ఉన్నటుండి గుర్తుకు రావడముపై సర్వత్ర చర్చ సాగుతుంది.అయితే ఉద్యోగుల అనందమునకు అవదులు లేవని చెప్పారు. అలాగే 10117 మంది కాంట్రాక్టు ఉద్యోగులు క్రమబద్ధీకరణ అంటే మక్కున వేసు వేసుకుంటున్నారు. ఏదీ ఏమైన ఉద్యోగులకు సిపియస రద్దు, సిపియస్ ఏర్పాటుతో ఉద్యోగులను వైసిపి ఖాతాలోకి మార్చుకుందనే వాదన వినిస్తుంది అయితే 4సంవత్సరాలు పాటు వారు దర్వాలు చేసిన దానికి నేడు పలితము దక్కిరందని అనందము వ్యక్తం చేస్తునారు.

## 'నారాలోకేష్ మిషన్ రాయలసీమ సభకు తరలిన టిడిపి నేతలు'

**కొలిమిగుండ్ల, జూన్ 7, ప్రభాతవార్త :** కడప జిల్లాలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో బాగంగా బుధవారం నిర్వహించిన మిషన్ రాయలసీమ సభకు కొలిమిగుండ్ల మండలానికి చెందిన పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి తరలివెళ్లారు. మండల టిడిపి అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి, మండల తెలుగు యవత అధ్యక్షులు పెట్నికోట గొంగటి హుస్సేన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నంద్యాల ప్రసాదుతో పాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు మిషన్ రాయలసీమ సభలో పాల్గొన్నారు. అనంతరం యువనేత నారా లోకేష్‌ను కలిసినట్లు తెలిపారు. రాయలసీమ అభివృద్ధి కోసం నారా లోకేష్ ప్రణాళికలు అద్భుతంగా వున్నాయని టిడిపి యువ నాయకులు గొంగటి హుస్సేన్‌రెడ్డి, నంద్యాల ప్రసాదు తదితరులు పెర్కొన్నారు.

## కార్పొరేట్ విద్యాసంస్థల నిలువుదోపిడిని అరికట్టండి

**నంద్యాల టెక్కె, జూన్ 07, ప్రభాతవార్త:** చైతన్య, నారాయణ కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల నిలువు దోపిడిని విద్యాశాఖ అధికారులు అరికట్టాలని ఎఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయుడు డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ధనుంజయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా చైతన్య, నారాయణ విద్యాసంస్థలు పుస్తకాల కొనుగోలు పేరుతో విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేజీ నుండి 10వ తరగతి వరకు పుస్తకాలు, అడ్మిషన్, ట్యూషన్, వ్యాన్ ఫీజులు అంటూ వివిధ రూపాల్లో డబ్బులను వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడి చేస్తున్నారన్నారు. పాఠశాలల్లో టై, షూ, బెల్టు, యూనిఫాంలు అమ్మకూడదని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసినప్పటికి చైతన్య, నారాయణ పాఠశాలల యాజమాన్యం మాత్రం పాఠశాలలోనే దుకాణాలు పెట్టి అమ్ముతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు నిద్రమత్తు వీడి ఆర్థిక అరాచాలకు పాల్పడుతున్న చైతన్య, నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని లేనియెడల ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, నాయకులు మనోహర్, రవితేజ, కరుణాకర్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాల్టి మేనేజర్‌గా మేఘనాథ్‌గౌడ్



**నందికొట్కూరు,జూన్ 7,ప్రభాతవార్త:** పట్టణ మున్సిపాల్టి కార్యాలయ మేనేజర్‌గా మేఘనాథ్‌గౌడు నియమితులయ్యారు. గతంలో ఇక్కడ మేనేజర్‌గా పనిచేస్తున్న బేబి సాధారణ బదిలలో భాగంగా ఎమ్మిగనూరుకు బదిలి అయయ్యారు. అక్కడ పనిచేస్తున్న మేఘనాథ్‌గౌడు ఇక్కడ బదిలిపై వచ్చారు. బుధవారం ఆయన భాధ్యతలు చేపట్టారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు.

## దళితులకు రక్షణ కల్పించండి :-కెవిపిఎస్ డిమాండ్



**రచ్చుమర్రి(మంత్రాలయం),జూన్ 7,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామ దళితులకు రక్షణ కల్పించాలని కెవిపిఎస్ నాయకులు జయరాజు,సిఐటియు జిల్లా నాయకులు అంజిబాబులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో ఉన్న దళితుల కాలనీలో పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమి పర్వదినం రోజున దళితులు పరుగుపందెంలో వాల్మీకులతో కలిసి పాల్గొంటామని కోరినందుకు దళితులైన శాంతిరాజు,యేసేబులపై కులం పేరుతో దూషించి దళితులపై వాల్మీకులు మూకుమ్మడిగా దాడిచేయడం దారుణమన్నారు.ప్రస్తుతం గ్రామంలో పోలీసులు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.అయినా కూడా దళితుల ఇళ్ళపైకి వెళ్ళి దాడులకు ప్రయత్నించినట్లు చెప్పారు.దళితులపై దాడులకు పాల్పడిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ తరలించాలని వెల్లడించారు.ఇద్దరు దళితులపై నమోదు చేసిన కేసులను ఎత్తి వేయాలని కోరారు.గ్రామంలో ఘర్షణలకు పాల్పడకుండా శాంతియుతంగా ఉండేందుకు పోలీసులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు సురేష్,రాజు,మారెప్ప,ఆంధ్రయ,విజయ్,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## తీగల వంతెన బదులుగా బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మించాలి



**కొత్తపల్లి,జూన్ 7,ప్రభాతవార్త:** తీగల వంతెనకు బదులుగా బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మించాలని, సిద్దేశ్వరం అలుగుతోనే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని సి.పి.ఐ. నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు బృందం సిద్దేశ్వరం ప్రాంతాన్ని సంధర్శించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు దశబ్దాల కాలం నుండి రాయలసీమ వెనుకబాటు తనానికి గురి అవుతున్నదని, కనీసం త్రాగేందుకు మంచి నీరు కూడ లేని పరిస్థితి వుందన్నారు. రెండు రాష్ట్రాలకు నీరు అంధించేందుకు త్యాగం చేస్తున్న ఈ ప్రాంత అభివృద్ధి, సాగునీరు పట్ల అధికారులు, పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని, సిద్దేశ్వరం అలుగు నిర్మిస్తే రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలం అవుతందన్నారు. అన్ని ఉన్న అల్లుని నోట్లో శని ఉందన్న చందంగా ఈ ప్రాంత పరిస్థితి మారిందన్నారు. తక్షణమే కృష్ణానది నికరజలాలలో రాయలసీమ ప్రాంతానికి నీటి వాటా కేటాయించాలన్నారు. రాలసీమ ప్రాంతంలో ఉన్న అసమర్థ పాలకుల వల్లే రాయలసీమ వెనుబాటుకు గురి అవుతుందన్నారు. రాయలసీమ భవిషత్తుకై సిపిఐ పార్టీ పెద్ద ఎత్తున ఆంధోళనకు సిద్ధమవుతుందన్నారు. రైతులు సాగునీరు కోసం ఆంధోళనలు దీక్షలు చేస్తుంటే పాలకులు స్పంధించక పోవడం దారుణమని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబాఫక్రుద్దీన్, వి.రఘురాంమూర్తి, రమేష్‌బాబు, శ్రీనువాసులు ప్రతాప్, వెంకటశివుడు, ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

## '7మంది పేకాట రాయుళ్లు అరెస్ట్ - రూ.7050నగదు స్వాధీనం'



**కొలిమిగుండ్ల, జూన్ 7, ప్రభాతవార్త :** మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామ సమీపంలో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి, 7మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి వెల్లడించారు. గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేశామన్నారు. 7మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని, రూ.7050నగదు స్వాధీనం పరుచుకొని కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. అసాంఘీక కార్యకలాపాలపై కఠినచర్యలు చేపడతామని హెచ్చరించారు.

## వేసవి విజ్ఞాన శిబిరం ఆకస్మిక తనిఖీ




**గడివేముల, జూన్07, ప్రభాతవార్త ;** స్థానిక గ్రంథాలయంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపును బుధవారంనాడు గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థుల్లో విజ్ఞానంతో పాటు మానసిక ఉల్లాసం, క్రీడాస్ఫూర్తి కలుగుతుందని గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ప్రకాష్ పేర్కొన్నారు. ఆటల పోటీల్లో విజేతలైన వారికి బహుమతులను అందించారు. అనంతరం గ్రంథాలయాధికారి వి.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులందరికీ ముగింపు రోజున బహుమతులను అందించడం జరుగుతుందన్నారు.

## ఆటో కార్మికులకు అధికారులు పట్టాలు ఇవ్వాలి



**ఆదోనిలీగల్, జూన్07, ప్రభాతవార్త ;** ఆదోనిఆటో నగర్ ఆటో కార్మికులకు అధిఆరులు వెంటనే పట్టాలు ఇవ్వాలని సీఐటీయూ సీనియర్ నాయకులు మహానందరెడ్డి, కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, కార్యదర్శి లక్ష్మన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం వారు మాట్లాడుతూ కొత్త బస్టాండు ఆటో కార్మికులకు యూనియన్ గుర్తింపు కార్డులను అందజేయడం జరిగిందన్నారు. ఆటో నగర్ ఏర్పాటు చేస్తామని గతంలో డబ్బులు కట్టించుకున్న వారికి కొత్త వారి ఆటోనగర్‌లో పట్టాలు పంపిణీ చేయాలని అధికారులను కోరారు. అదేవిధంగా ఆటో కార్మికులందరికీ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, ప్రమాద బీమా ఆటో కార్మికులకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేవారు. కేంద్ర ప్రభుత్వం డీజిల్ సబ్సిడీ కింద ఆటో కార్మికులకు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని సందర్భంగా ఆటో కార్మికులకు తెలియజేశారు. ఈ కార్యక్రవయిలో కొత్త బస్టాండు ఆటో యూనియన్ నాయకులు మహేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎదురుపాడు గ్రామంలో విద్యుత్ మోటర్ తీగల చోరి



**కొత్తపల్లి జూన్07,ప్రభాతవార్త ;** మండలంలోని ఎదురుపాడు గ్రామ పొలిమేరకు చెందిన పొలాలలో ఉన్న బోర్లు , బావుల విద్యుత్ మోటర్ తీగలుచోరికి గురికావడంతో రైతులు అందోళన వ్యక్తంచేస్తున్నారు.మంగళవారం రాత్రి నేరెడు శ ంకర్ ,పగిడిమాను వెంకటేశ్వర్లు,షెక్ ముర్తుజావలి,బోయ నరేష్ ,పూసలపాటి రవీంద్ర ల తో పాటు పలువురి రైతులకు చెందిన విద్యుత్ తీగలను గుర్తుతెలియని దుండగులు కట్ చేసుకోని ఎత్తుకుపోయారు.బుధవారం రైతులు పొలాలకు వెళ్లిచూసుకోని అందోళనకు గురయ్యారు.ఇలా ఒకేరోజు పలువురి రైతుల విద్యుత్ తీగలు చోరికి గురికావడంతో గ్రామంలో చర్చనీయమంశంఅయ్యింది.

## అంగన్వాడీ వర్కర్ కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

**నంద్యాల టెక్కె, జూన్ 07, ప్రభాతవార్త:** ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం రాయవరం గ్రామంలో హత్యకు గురైన అంగన్వాడీ వర్కర్ హనుమాయమ్మ కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్ హనుమాయమ్మ హత్యను నిరసిస్తూ నంద్యాల అర్బన్ ప్రాజెక్టు కార్యదర్శి సునీత అధ్యక్షతన బుధవారం నంద్యాల తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డిప్యూటీ తహశీల్దారు రమాదేవికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల ్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి నిర్మల, ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు తోటమద్దులు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కె.లక్ష్మణ్, కేఎండీ.గౌసలు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్ హనుమాయమ్మను ట్రాక్టరుతో తొక్కించి అతి కిరాతకంగా హత్య చేసిన వైకాపా నాయకులు కొండలరావును వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పేదలకు, గర్భిణీలకు, చిన్నారుకుఉ ఎన్నో సేవలందిస్తున్న అంగన్వాడీ వర్కర్‌ను దారుణంగా హత్య చేయడం హేయమైన చర్య అన్నారు. ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా చట్టం తీసుకురావాలని ఇలాంటి దాడులకు పా ల్పడే వారిని కఠినంగా శిక్షించి అంగన్వాడీ వర్కర్లకు రక్షణ కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు నాగరాణి, లలితమ్మ, నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పొలాలకు వెళ్లే రహదారి సమస్యను పరిష్కరించండి



ఫోటో నం. 07 మిడుతూరు 02. పొలాలకు వెళ్లే రహదారిపై చేరిన నీరు

మిడుతూరు, జూన్07, ప్రభాతవార్త ; మండలకేంద్రమైన మిడుతూరులో బోయ బరకల పొలాలకు వెళ్లే రహదారిలో నీరు నిల్వ చేరి పొలాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని రైతులు వాపోతున్నారు. ఈ రహదారి పక్కన జగనన్న కాలనీకి చెందిన జీఎల్ఎస్ఆర్ వాటర్ ట్యాంకులు ఉన్నాయి. అయితే ఈ వాటర్ ట్యాంకుల నుంచి వృథాగా పోయే నీరు రహదారిపై నిల్వ చేరి రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. మిడుతూరుకు చెందిన వేలాది ఎకరాల పొలానికి వెళ్లే రహదారి ఇదే. నిరంతరం రైతులు పనులతో రద్దీగా ఉంటుంది. ఎద్దులబండ్లు, వ్యవసాయ పనులకు వెళ్లే వాహనాలు, గ్రాసం సరఫరా, సరుకును మోసుకెళ్లే బండ్లు అంతా ఈ రహదారి పైన వెళ్లాల్సిందే. ఈ నీళ్ల ట్యాంకులు నిర్మించి వాటి నుంచి నీరు రహదారిపై చేరుకోవడంతో రాకపోకలకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం రైతులు, వ్యవసాయ కూలీలు నడవడానికి కూడా ఈ రహదారి ఇబ్బందికరంగా మారిందని రైతులు వాపోతున్నారు. అదేవిధంగా ఈ రహదారిలోనే వనదేవతల దేవాలయాలకు భక్తులు వెళ్తారు. భక్తులు దేవాలయానికి వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు. వెంటనే నిధులు మంజూరు చేసి రహదారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తువ్వ చిన్నమల్లారెడ్డి, శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయ గాలిగోపుర అభివృద్ధి కమిటీ చైర్మన్ బన్నూరు నాగిరెడ్డి, శ్రీ వాసవీ దేవాలయ చైర్మన్ భూమా కృష్ణమోహన్‌లు ఎంపీడీఓ జీఎన్ఎస్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఎంపీడీఓ ఏపీఓ జయంతిని రమదారి వద్దకు వెళ్లి పరిశీలించి సమస్యపై నివేదిక ఇవ్వాలని సూచించారు. రహదారి సమస్యను పరిష్కరిస్తామని ఎంపీడీఓ హామీ ఇచ్చారు.

## మృతులకు నివాళీలు అర్పించిన శిల్పా భువనేశ్వర్‌రెడ్డి



**వెలుగోడు,జూన్ 7,ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రం యాదగిరి వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురి మృతదేహాలను వెలుగోడు తీసుకొని రావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బుధవారం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి మృతదేహాలను సంధర్శించి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు అందరికి అండగా ఉంటామని ఇలాంటి సంఘటన జరగడం భాధాకరమని, చికిత్సలు పొందుతున్న వారికి అన్ని విధాల సహాయ సహాకారాలు అంధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రకమంలో వెలుగోడు పట్టణ అధ్యక్షులు ఎం.ఇలియాస్‌ఖాన్, షంషీఈర్, ఖాదర్‌వలీ, మొహమ్మద్ హుశ్శేన్, షబీఈబ్బర్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## సార్ ఫిల్టర్ నీరు కావాలి.....

**మిడుతూరు, జూన్07, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరులో నెల రోజులుగా ఫిల్టర్ నీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎంపీడీఓ సార్ ఎలాగైనా ఫిల్టర్ యంత్రానికి మరమ్మతుల కోసం చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ జి.ఎన్.ఎస్.రెడ్డిని గ్రామస్తులు కోరుతున్నారు. మిడుతూరులో ఫిల్టర్ నీరు సరఫరా చేసే మోటార్‌తో పాటు, ఇతర సమస్యలు తలెత్తడంతో నెల రోజులుగా ఫిల్టర్ వాటర్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఫిల్టర్ నీరు సరఫరా ద్వారా వచ్చే ఆదాయం గత సంవత్సరం డిశంబర్ నెల వరకు గ్రామ పంచాయతీలో డబ్బులు జమ చేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ యేడాది జనవరి నుంచి ఏప్రిల్ నెల వరకు సమకూరిన డబ్బును ఫిల్టర్ మోటార్‌కు, ఇతర పనులకు ఖర్చు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇది అలా ఉండగా ఎఫల్టర్ మోటార్ మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయాలని నిర్వాహకులు గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకెళ్లగా ముందు పనులు చేయండి ప్రభుత్వం నిధులు మంజూరు చేశాక మీరు తీసుకోవచ్చని గ్రామ పంచాయతీ చెప్పింది అని నిర్వాహకులు అంటున్నారు. అయితే పనులు చేసిన డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియనప్పుడు తాము డబ్బులు ఎలా ఖర్చు చేస్తామని నిరా వ్వాహకులు అంటున్నారు. దీంతో నెలరోజులైనా సంస్థ పరిష్కారం కావడం లేదు. ఈ విషయంపై ఎంపీడీఓ జీఎంఎస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా గ్రామ పంచాయతీ వారిని, నిర్వాహకులను ఇరువురిని సమావేశపరిచి ఫిల్టర్ నీటి సమస్య పరిష్కరిస్తామని ఎంపీడీఓ చెప్పారు.



## గ్యాస్‌సిలెండర్ పేలి కొట్టం దగ్ధం



**ప్యాపిలి జూన్7(ప్రభాతవార్త):** మండల పరిధిలోని చంద్రపల్లె గ్రామంలో బుధవారం గ్యాస్ సిలెండర్ పేలిన ప్రమాదంలో గుడిసె కాలిపోయినట్లు ప్రజలు తెలిపారు. గ్రామానికి చెందిన షేక్ పెద్దమాబు అనేవ్యక్తి నివసిస్తున్న కోట్టంలో గ్యాస్ సిలెండర్ నుండి గ్యాస్ లీకై పేలినట్లు బాధితులు పేర్కొన్నారు. గ్యాస్ సిలెండర్ పేలి మంటలు వ్యాపించి తాము నివసిస్తున్న గుడిసెకు నిప్పు అంటుకుందని వివరించారు. ఈ ప్రమాదంలో పెళ్ళి కోసం తెచ్చిపెట్టుకున్న వస్తువులు, సామాగ్రి కాలిపోయి లక్ష రూపాయల వరకు నష్టపోయినట్లు ఆవేధన వ్యక్తం చేశారు. గ్యాస్ సిలెండర్ పేలిన ప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

## లైసెన్సులు లేకుండ మొక్కలను విక్రయించరాదు




**ప్యాపిలి జూన్7(ప్రభాతవార్త):** లైసెన్స్‌లు లేకుండ మొక్కలను విక్రయించరాదని డిఏఏబి ఛైర్మన్ భరత్‌కుమార్, జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డిలు అన్నారు. స్థానిక మండల కార్యాలయంలో బుధవారం నర్సరీ యజమాన్యాలకు నర్సరీ పెంపకంపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సరీ నిర్వహకులు లైసెన్సులు తీసుకోని మొక్కలను ఉత్పత్తి చేయాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్‌బికెల ద్వార అనుసంధానం చేసి నాణ్యమైన మొక్కలను రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఉద్యానవనశాఖ ద్వార అమలు చేస్తున్న షెడ్‌నెట్ హౌస్‌లను, పాలీహౌస్‌లను సబ్సిడి ద్వార ఏర్పాటు చేసుకుని నాణ్యమైన మొక్కలను పెంచాలని కోరారు. నర్సరీ యాక్ట్ ప్రకారం ప్రతి ఒక్క నర్సరీ యజమాని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, లైసెన్స్ కోసం వెయ్యి రూపాయలను చలానా చెల్లించాలని, అదే విధంగా మొక్కల అమ్మకాల వివరాలను రికార్డు చేయాలన్నారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నర్సరీ యాక్ట్‌ను ప్రభుత్వం అమలు చేస్తున్నదని స్పష ం చేశారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ సలహ కమిటి ఛైర్మన్ మెట్టుపల్లె వెంకటేశ్వరరెడ్డి, నర్సరీ యజమానులు తదితరులు పాల్గోన్నారు.

## తెలుగు దేశం విజయాన్ని సియంగా చంద్రబాబును అపడము ఎవరితరం కాదు

**నంద్యాల, జూన్ 7, ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో 2024 సంవత్సరముతో తెలుగు దేశం పార్టి అదికారములోకి రావడము చంద్రబాబునాయుడును సియంగా ప్రమాణ స్వీకారము చేయడాని ఎవరు అపలేరని తెలుగు దేశం పార్టి పోల్టిభ్యూరో సభ్యులు అయ్యన్న పాత్రుడు జోష్యం చెప్పారు. బుదవారము కర్నూలోకి లోకాయుక్త కోర్టు పనిమీద వెల్లుతూ నంద్యాలోని తెలుగు దేశం పార్టి సీనియర్‌నాయకుడు యంయండి ఫరూక్, మాజీ శాసన సభ్యులు భూమాబ్రహ్మానందరెడ్డి మర్యాద పూర్వకముగా కలిశారు ఈ సందర్బము అయ్యన్నపాత్రుని యంయండిఫరూక్, భూమాబ్రహ్మానందరెడ్డిలు సన్మానించారు. అనంతరము అయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలన సాగుతున్నదని ఈ అరాచక పాలనలో ప్రజలంతా విసిగి వేశారి పోయారు చెప్పారు. అందుకు ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బాబుకు పట్టకట్టడానికి జనము కేరింతలు కొట్టుతున్నారని చెప్పారు. సైకో పాలన అంతిమ గడియల్లో ఉందని చెప్పారు. అరిపోయే ద్వీపానికి వెలుగు ఎక్కువ అనే విదముగా అరాచకాలు సృష్టించొక పనిగా పెట్టుకున్నారని చెప్పారు. పేదలను పీడించడము వైసిపి పాలనకు ఒక పని అన్నారు. వారికి ఎవరు అడ్డు వచ్చిన వారిపై దాడులు చేస్తు పోతున్నారని చెప్పారు. వైయస్ సునీత చేస్తున్న పోరాటానికి అబినందనీయమని చెప్పారు. దుర్మార్గులతో చేస్తున్న అమె పోరాటానికి ప్రజా మద్దత్తు అవసరమన్నారు. వివేకాను చంపిన వాళ్లకు ఖచి ్చతంగా శిక్షపడాలని దేవుడిని కోరుకుంటానని చెప్పారు. సియంలను కూడా అరెస్టు చేసిన ఘనతున్న సిబిఐ ఒక యంపిని ఎందుకు అరెస్టు చేయ్యలేక పోతున్నారని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో శ్రీశైలం తెలుగు దేశంనాయకులు ఏరాపుప్రతాపరెడ్డి దూదేకుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ డాక్టరుబాబన్ కుందూరు శివరామిరెడ్డితెలుగు దేశంపార్టి పోల్‌కోఅర్డినేటరు అసెంబ్లీ విభాగము నంద్యాల సభ్యులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



**గోనెగండ్ల జూన్ 7 ప్రభాతవార్త :** రైతులకు విత్తనాల వా ్యపారులు ఎంఆర్‌పీ ధరలకు కాకుండా అధిక ధరలకు విక్రయిస్తే ఆ దుఖానా దారునిపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయశాఖ అధికారిణి హేమలత హెచ్చరించారు. బుధ వారం గోనెగండ్లలోని ఆర్‌బీకే లను తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఎంత మంది సిబ్బంది ఉన్నారు. ప్రతి రోజు ఎంత మంది రైతులు ఆర్‌బీకేకు వస్తున్నారు. వారి సమస్యలను ఆర్‌బీకే సిబ్బంది తెలుసుకుంటున్నారా లేదా అని సిబ్బందిని అగిడి తెలుసుకున్నారు. ఆర్‌బీకే సిబ్బందికి రైతుకు ఎలాంటి సహాయాలు చేయాలో వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విత్తనాల వ్యాపారులు రైతులకు ఎంఆర్‌పీ ధరలకు ఆమ్మకాలు జరపాలని తప్పని సరిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు. రైతులు కూడా బిల్లులకు పంట కాలం పూర్తి అయ్యే వరకు దగ్గర ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీకే సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## చెరువునీటి సామర్థ్యం పెరిగితే సాగు సామర్థ్యం పెరుగుతుంది



**గోనెగండ్ల జూన్ 7 ప్రభాతవార్త :** చెరువులలో నీటి సామర్థ్యం పెరిగితే తద్వార పంట సాగు సామర్థ్యం, భూగర్భజలాలు పెరగడం జరుగుతుందని ఆదోని అగ్రికల్చర్ ఏడీఏ గిరిష్‌కుమార్, డీఆర్‌పీ భగవాన్ అన్నారు. బుధవారం ఎర్రబాడు గ్రామంలో కొత్త చెరువు పూడిక తీత పనులను వారు పరిశీలించారు. అలాగే అమృతసరోవర్ పథకం కింద ఉపాధినిధులతో చెరువు పూడిక తీత, కంపచెట్లు తొలింగిపు పనులను వారు పరిశీలించారు. శిలాఫలకంను ప్రారంభించారు. చెరువు నీటి నిలువ సామర్థ్యం పెరిగిందన్నారు. దీంతో రైతులకు ఎంతో ఉపాయోగం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో గిరిష్‌కుమార్, భగవాన్ మాట్లాడుతూ జాబ్‌కార్డు ఉన్న ప్రతి కూలీ ఉపాధిపనులకు హజరుకావాలని కోరారు. వేసవి కాలం కావున ఉదయమే పనులకు హజరై పనులు పూర్తి పూర్తి చేసుకోవాలని కోలతల ప్రకారం పనులు చేస్తే కూలీ గిట్టుబాటు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మహమ్మద్‌భాషా, ఇసి ఉస్మాన్‌భాషా, టీఏ ఉమామహేశ్వరి, శివ, ఉపాధి సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి



**గోనెగండ్ల జూన్ 7 ప్రభాతవార్త :** మహిళలు ప్రభుత్వం అందించే ఆర్థిక సహకారంతో స్వశక్తి గా వ్యాపారులు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కోరారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఐకేపీ కార్యాలయంను సందర్శించారు. ఈ సందర్భంగా మహిళలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మహిళలతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఆందించే ఆర్థిక సహాకారంతో ఏ వ్యాపారాలు చేసుకుటున్నారని అడిగి తెలుసుకున్నారు. మహిళలు తాము చేసే వ్యాపారాల గురించి ఆయనకు వివరించారు. స్వశక్తితో మరింత ఆర్థిక ంగా ఎదగాలని సబ్ కలెక్టర్ సూచించారు. అలాగే చేతి వృత్తి పనులు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మహిళలు మాట్లాడుతూ గోనెగండ్లలో కేవలం ఒకే బ్యాంక్ ఉన్న కారణంగా ఎప్పుడు రద్దీగాను ఉంటుందని అందుచేత బ్యాంక్‌లో పనులు సకాలంలో కావడం లేదని గోనెగండ్లకు మరో బ్యాంక్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం శ్రీశక్తి భవన నిర్మాణంను అభిషేక్‌కుమార్ పరిశీలించారు. ఎందుకు నిర్మాణ పనులు అగిపోయాయని అడిగి తెలుసుకున్నారు. మహిళలకు ప్రత్యేకంగా మహిళా మార్టును ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. కావున మహిళా గ్రూపులు మహిళా మార్టులను ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేయాలన్నారు. అందుకుగాను సింగిల్ విండో కార్యాలయం గోడౌన్ పరిశీలించారు. మహిళల అభివృద్ధి కోసం తగు సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వేణుగోపాల్, ఇన్‌చార్జి ఏపీఎం లితారాణి, ముక్కన్న, శకుంతల, వీరకృష్ణుడు, జమ్మన్న, మహిళా సంఘం నాయకురాళ్లు పాల్గొన్నారు.

## ఘనంగా చర్చి ప్రతిష్ఠ



**చాగలమ ర్రి, జూన్7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దబోధనం గ్రామంలో పరిశుద్ధ సైతేన్ సీఎస్ఐ చర్చి 30వ ప్రతిష్ఠ వార్షికోత్సవం, ధన్యురాలు కన్యమరియమ్మ పర్వదినాన్ని క్రైస్తవులు భక్తిశ్రద్ధతలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఆలయంలోని విశిష్ఠతను, మందిరం యొక్క ప్రాధాన్యతను ప్రజలకు వివరించడం జరిగింది. అనంతరం ఫాస్టర్ అమ్మ విమలమ్మ ధన్యురాలు కన్యమరియమ్మ గురించి వివరించి చెప్పారు. స్త్రీలలో ఆశీర్వదించబడిన ధన్యురాలని ఆమెను కొనియాడారు. అలాగే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు ధోని దానం, ధోని శాంతయ్య, ఏసేబుతోపాటు సంఘ సభ్యులు ధోని సుధాకర్, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## పెళ్లికానుకలు అందజేత



**బనగానపల్లెరూరల్, జూన్7, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యనకండ్ల గ్రామంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరారెడ్డి ఆశీర్వాదంతో అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు బీసీ మదనభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన వల్లెపు వెంకటేశ్వర్లు కుమార్తె వివాహం సందర్భంగా పెళ్లికానుక బుధవారం అందజేయడం జరిగింది. అలాగే అదే గ్రామానికి చెందిన కీ. శే. గంగదాసు సుబ్బరాయుడు, కుమారి దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా పెళ్లికానుక ఇవ్వడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే దంపతుల సహాయ సహకారాలతో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపడతామని బీసీ మదనభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

## గోదుల పక్కీరారెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, జూన్7, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ఇల్లూరుకొత్తపేట గ్రామానికి చెందిన గోదుల పక్కీరారెడ్డి(74) గత రెండు రోజుల క్రితం మోటర్ సైకిల్ పై ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తూ ఆ వాహనం అదుపుతప్పి ఆయన కిందపడ్డారు. దీంతో ఆయనకు బలమైన గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి గ్రామానికి చేరుకుని పక్కీరారెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఘనంగా ఎంపిపి జన్మదిన వేడుకలు



**చాగలమ ర్రి, జూన్7, ప్రభాతవార్త:** చాగలమర్రి మండల అధ్యక్షులు రామిశెట్టి వీరభద్రుడు పుట్టిన రోజు వేడుకలు బుధవారం అభిమానులు, సన్నిహితుల మధ్య ఘనంగా నిర్వహించారు. చాగలమర్రి పట్టణంలోని ముత్యాలపాడు బస్టాండ్ సమీపంలో ఆయన స్వగృహంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సన్నిహితుల మధ్య కేక్‌కట్‌చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ కమిటీ సభ్యులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తోడేళ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు, వైసీపీ నాయకులు గంగయ్య, నాగేంద్ర కుమార్, ఐడియా బాబు, రవికుమార్, చిన్న పీరయ్య, అంకాల్‌రెడ్డి, గిరి, కృష్ణయ్య, కళ్యాణ కమిటీ సభ్యులు నరసింహశాస్త్రి, జయదేవరెడ్డి, నాగభూషణం, జ్వాల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులు

### - సమయపాలన పాటించని సర్వసభ్య సమావేశం

**పత్తికొండ, జూన్7, ప్రభాతవార్త:** పత్తికొండ సర్వసభ్య సమావేశానికి 12 గంటల సమయం కావస్తున్న అధికారులు సర్వసభ్య సమావేశానికి సమయానికి హాజరుకాకపోవడంతో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. కొంత మంది సర్పంచ్‌లు సర్వసభ్య సమావేశానికి హాజరుకాలేదు. ఎంపిటిసిలు మాత్రమే హాజరయ్యారు. సర్వసభ్య సమావేశం అందరు అధికారులు హాజరైన తరువాత సాఫీగా సాగింది. సెబ్ డిపార్ట్‌మెంట్ అన్ని సర్వసభ్య సమావేశాలకు హాజరుకాకుండాఈ సమావేశానికి హాజరై ఆ శాఖకు సంబంధించిన సమస్యలను తెలియజేశారు. దేవనబండ సర్పంచ్ ప్రమీలా గుడి ముందర, బడి ముందర విచ్చలవిడిగా నాటుసారా, కర్ణాటక లిక్కర్ దొరుకుతున్నప్పటికి కూడా ఈ శాఖకు సంబంధించిన అధికారులు ఏమి చేశారన్నారు. దూదేకొండ ఎంపిటిసి నడిరోడ్డు పైనే ప్రతి గ్రామంలో నాటుసారా, కర్ణాటక లిక్కర్ విచ్చలవిడిగా అమ్ముతున్నప్పటికి కూడా సెబ్ అధికారులకు తెలుసా తెలియదా అని ఆమె ప్రశ్నించారు. ఆర్టీసీ అధికారుల పై ఎంపిపి మండిపడ్డారు. ఆర్టీసీ అధికారులు ఆదోని నుండి పత్తికొండకు రూట్లల్లో తిరిగే బస్సులు టౌన్‌లో తిప్పాలని ఎంపిపి సర్వసభ ్య సమావేశం చర్చించడం జరిగింది. ఆ శాఖ అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరుకాలేకపోయారన్నారు. ఎంపిటిసిలు, సర్పంచ్‌లు కూడా ఆదోని నుండి పత్తికొండకు వచ్చే బస్సులు పిల్లలు, ప్రజలు, వృద్ధులు, ప్రయాణీకులందరూ ఇబ్బందులు పడుతున్నప్పటికి కూడా ఈ రూట్‌లో తిరిగే బస్సులను టౌన్‌లో రూట్ తిప్పాలని పత్తికొండ టౌన్‌కు దూరంగా ప్రయాణీకులను దింపిపోవడం వల్ల వృద్ధులు




నడవలేకపోతున్నరన్నారు. సర్వసభ్య సమావేశంలో ఆర్టీసీ అధికారుల పై మండిపడ్డారు. విద్యుత్ శాఖకు సంబంధించిన అధికారులు రైతులకు 24గంటలు కరెంట్ ఉదయం, రాత్రి అందజేస్తున్నామని సంబంధిత శాఖ అధికారులు తెలియజేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నీటి సమస్యల పైన చెందోలి, చక్రాలలో టెండర్లు పూర్తయిన తరువాత పనులు చేపడతామన్నారు. సర్వసభ్య సమావేశంలో భూ సమస్యల పైన, భూకబ్జాల పైన చర్చించడం జరిగింది. పెద్దహుల్తి గ్రామంలో సర్పంచ్ కొలంట్ల విజయలక్ష్మి ప్రైవేట్ అక్రమ లేఔట్ల పైన తహసీల్దార్‌ను ప్రశ్నించారు. మేం ఇచ్చిన అర్జిని అక్రమ లేఔట్లను ఏమి పరిష్కరించారని సమావేశంలో సర్పంచ్ అడిగారు. ఎంపిపి హాజరుకాని శాఖ అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఎంపిడివోకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశం సాఫీగా సాగింది. సర్వసభ్య సమావేశంలో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు మాత్రమే హాజరుకావాలని అనధికారికంగా కొంత మంది నాయకులు సర్వసభ్య సమావేశంలో పాల్గొంటున్నరన్నారు. ఇలాంటి అనధికారిక సమావేశంలో పాల్గొనడం వల్ల సర్వసభ్య సమావేశం ప్రజాప్రతినిధులు కాకున్న సర్వసభ్య సమావేశంలో కూర్చోడం వల్ల ఆ సభకు ఉన్నా విలువ పోతుందని దీనికి సంబంధించిన అధికారులు దీని పై దృష్టిసారించాలన్నారు. తక్షణమే ఇలాంటి వారిని సర్వసభ్య సమావేశంలోకి రానివ్వకూడదని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## 3వేల టెట్రా ప్యాకెట్లు ధ్వంసం



**వెల్దుర్తి,జూన్7,ప్రభాతవార్త :** వెల్దుర్తి,క్రిష్ణగిరి పోలీస్ స్టేషన్‌లకు సంబంధించి పట్టుబడ్డ 3 వేల టెట్రా ప్యాకెట్లను బుధవారం పత్తికొండ సబ్‌డివిజన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు.ఈ సందర్బంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా సరే అనుమతులు లేకుండా మద్యంను సరఫరా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.ఇందుకు సహాకరించిన వారిపై సైతం కేసులు నమోదు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి సిఐ యుగంధర్,ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాక్షన్ జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దు - పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి

**- చెరుకులపాడు పికెట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్పీ...**

**- నేరాలపై ప్రజలకు అవగాహన...**



**వెల్దుర్తి,జూన్7,ప్రభాతవార్త :** ఫ్యాక్షన్ జోలికి వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని పత్తికొండ సబ్‌డివిజన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు.స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలోని 1వ కేటగిరిలో ఉన్న ఫ్యాక్షన్ గ్రామమైన చెరుకులపాడులో డిఎస్పీ బుధవారం సాయంత్రం వెల్దుర్తి సిఐ యుగంధర్,ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డిలతో కలిసి పికెట్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం గ్రామ ప్రజలతో డిఎస్పీ సమావేశం అయ్యారు.ఈ సందర్బంగా డిఎస్పీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఫ్యాక్షన్‌కు దూరంగా ఉండాలన్నారు.భూ తగాదాలలో సమస్యలు ఏర్పడితే పోలీసులఉ ఆశ్రయించాలని సూచించారు.గొడవలకు దిగరాదన్నారు.నకిలీ విత్తనాల గురించి తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు.ఆన్‌లైన్ మోసాలు ఎక్కువ అవుతున్నాయని అప్రమత్తంగా ఉండాలన్నారు.మీకు ఫోన్ చేసి సైబర్ క్రైమ్ నేరసుతలు బ్యాంక్ వారమంటూ ఆధార్‌కార్డు,పాన్‌కార్డు,బ్యాంకు వివరాలు,ఓటిపి లాంటివి చెప్పమని అడిగితే చెప్పరాదన్నారు.రోడ్డు భద్రతపై,పోలీస హెల్ప్‌లైన్ గురించి అవగాహన కల్పించారు.అసాంఘిక కార్యకలాపాలైన మట్కా,పేకాట,నాటుసారా,బెల్టుషాపు,బెట్టింగ్ వంటి వాటి నిర్మూలనకు ప్రజలు సహాకరించాలన్నారు.మీ గ్రామంలో ఇవి జరుగుతుంటే తమకు సమాచారం ఇవ్వాలన్నారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి సిఐ యుగంధర్,ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి,పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి ఎంపిడిఓ కార్యాలయ ఏఓగా లలిత

**వెల్దుర్తి,జూన్7,ప్రభాతవార్త :** వెల్దుర్తి ఎంపిడిఓ కార్యాలయం ఏఓ (అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్)గా లలిత బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఎమ్మిగనూరులో పనిచేస్తున్న ఈమె సాధారణ బదిలీలో భాగంగా వెల్దుర్తి ఏఓగా వచ్చారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా పూర్తి చేస్తానన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలు ఈనెల 12 నుంచి పునఃప్రారంభం

**కర్నూలు విద్య, జూన్ 7, ప్రభాతవార్త ః** జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు డిఇఓ అదేశాల మేరకు 12-06-2023 నుంచి ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభించబడతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న గోరుముద్ద పథకం అమలులో భాగంగా విద్యార్థులకు రాగి జావ పిండి, బెల్లం, బియ్యం, గుడ్లు, చిక్కిలు, సకాలంలో ప్రతి పాఠశాలలో అందుబాటులో ఉంచడానికి ప్రధానోపాధ్యాయులు తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా అలా చేయని యెడల వారిపై తగిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## యూనివర్శిటి పరిధిలోని డిగ్రీ 2016 బ్యాచ్ విద్యార్థులకు ఈనెల 17 నుంచి పరీక్షలు

**కర్నూలు విద్య, జూన్ 7, ప్రభాతవార్త ః** రాయలసీమ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ ఆనందరావు అదేశాల మేరకు యూనివర్శిటి పరిధిలో డిగ్రీ 2016 బ్యాచ్ విద్యార్థులకు పరీక్షలు 17-06-2023 తేదిన జరుపుటకు ఏర్పాటు చేసినట్లు పరీక్షల డీన్ ఆచారయ సి విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. మొత్తం 3 పరీక్షా కేంద్రాల్లో పరీక్ష జరుగుతుందని ఎస్టీ జోసఫ్ డిగ్రీ కళాశాల కర్నూలు, పిఎస్‌సి అండ్ కెవిఎస్‌సి గవర్నమెంటు డిగ్రీ కళాశాల నంద్యాల, అదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆధోని కళాశాలల్లో నిర్వహించబడుతున్నాయన్నారు. హాల్ టిక్కెట్లు 10-06-2023 తేది నుంచి విద్యార్థులు వారి కళాశాల ప్రిన్సిపాల్ వద్ద నుంచి తీసుకోవాల్సిందిగా తెలియజేశారు.

## మునీర్‌బాష కుటుంబాన్ని పరామర్శించి మాజీ ఎమ్మెల్యే బుడ్డా



**బండిఆత్మకూరు, జూన్ 7, ప్రభాతవార్త ః** కర్నాటక రాష్ట్రం కలుగురగిరిలోని ఖ్వాజాబందే నవాజ్ దర్గా సందర్శించడానికి బండిఆత్మకూరు గ్రామానికి, వెలుగోడుకు చెందిన 19 మంది తుఫాన్ వాహనంలో బయలుదేరి కర్నాటక రాష్ట్రం యాదగిరి జిల్లా సైదాపుర్ సమీపంలో బలిచక్రిగ్రామం క్రాస్‌లో జాతీయ రహదారి పక్కనున్న అగివున్న లారీని మంగళవారం తెల్లవారుజామున ఢీకొట్టడంతో 5 మంది అక్కడికక్కడే మృతిచెందగా 14 మందికి తీవ్రగాయాలు మృతిచెందిన 5 మందిలో బండిఆత్మకూరు గ్రామానికి చెందిన నివాసి మునీర్‌బాష (40) అతని కుమారుడు ముద్దసీర్ మృతదేహాలను గ్రామానికి తీసుకువచ్చిన సమాచారం నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సందర్శించి మృతదేహాలకు నివాళ్లు అర్పించారు. మునీర్‌బాష భార్య సుస్మాతో మీ కుటుంబానికి అండగా ఉంటానని హామి ఇచ్చారు. ఆర్థికసాయం అందజేస్తామని తెలిపారు. ఈకార్య క్రమంలో మండల అధ్యక్షులు నందిపాటి నరసింహారెడ్డి, లాయర్ కృష్ణారెడ్డి, జాకీర్‌ఖాన్, అన్వర్‌ఖాన్, బోధనం మల్లేశ్వర్‌రెడ్డి, వెంగల్‌రెడ్డి పేట శ్రీనివాసులు, నాగేశ్వర్‌రెడ్డి, అంజద్‌ఖాన్, ఇస్మాయిల్, అంజద్ అలీ, ఖలీల్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 7మంది లబ్ధిదారులకు సియం సహాయ నిధికింద మంజూరు



**నంద్యాల,జూన్ 7,ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి అరోగ్య శ్రీలో 3వేల రోగాలకు ఉచితంగా చికిత్స చేస్తున్న అందులో కూడా రాని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధిని ఇచ్చి అదుకుంటామని ఎంఎల్ఎ శిల్పా రవిచంద్రకిశోరురెడ్డి చెప్పారు. బుదవారము తన నివాసములో 7మంది లబ్ధిదారులకు సియం సహాయ నిధికింద మంజూరు అయిని 5లక్షల 57వేల రూపాయలచెక్కులను చైర్మన్‌తో కలిసిపి పంపినీ చేశారు ఈసందర్బముగా అయన మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గా అరోగ్య భరోసాకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అరోగ్యశ్రీ పథకముతో 3వేల సబ్బులనుచ నయము చేయిస్తున్నాడని చెప్పారు.అయితే అ 3 వేల సబ్బులకు వర్థించని పేదల బడుగుబలహీన వర్గాల వారికి ముఖ్యమంత్రి సహాయ నిధికింద నిదులు విడుదల చేయించి అదుకుంటున్నామని చెప్పారు. నంద్యాలయనియోక వర్గం పరిదిలో నేటికి ఎల్లీసిలతో కలిపి రూ 4కోట్ల 92లక్షల 55 వేల రూపాయల అర్థిక సహాయం సంబందిత లబ్ధిదారు పొందడము జరిగిందని చెప్పారు.పేదల అరోగ్యానికి భరోసా కల్పిస్తున్న సియంయ జగన్‌మోహన్‌రెడ్డికి లబ్ధిదారుల తరుపున ప్రత్యేక దన్యవాదాలు లెలిపారు. ఈకార్యక్రమంలో మున్సుపల్ చైర్మన్ మాబున్నీ అపోడైరెక్టర్లు సుబ్బరాయుడు, వైస్‌చైర్మన్ పాంషావలి, వైసిపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# అంగన్వాడీలలో మెనూ ప్రకారమే భోజనం అందించాలి

## బాల్య వివాహాల నిరోధక చట్టం పట్ల అవగాహన అవసరం : జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



**కర్నూలు, జూన్ 07, ప్రభాతవార్త :** అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూపర్వైజర్లను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆదేశించారు.జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో స్త్రీ, శిశు సంక్షేమ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారం, చదువు సక్రమంగా అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులను చేర్పించడంతో పాటు, వారికి అందిస్తున్న విద్య నాణ్యమైన రీతిలో ఉండేవిధంగా సూపర్వైజర్లు దృష్టి పెట్టాలన్నారు. పిల్లలకు అందాల్సినవి వారికి హక్కుగా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకుగాను ఐసిడిఎస్, విద్యా శాఖ, వైద్య సిబ్బందితో కూడా సమావేశాలు నిర్వహించేలా ఫైల్ సర్క్యులర్ చెయ్యాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో తప్పనిసరిగా అన్ని సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ పత్తికొండ, ఆదోని మండలాల్లో తక్కువ శాతం మార్పు చేశారని, ఈ నెల 12వ తేది లోపు తాత్కాలిక భవనాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను మార్చడంతో పాటు శాశ్వత అంగన్వాడీ కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు కల్పించేలా పంచాయతీ రాజ్ ఇంజనీర్లను పరిశీలించి దానికి తగిన వివరాలు ఐసిడిఎస్, పంచాయతీ రాజ్ ఇంజనీర్లు సర్టిఫై చేసి ఇవ్వాలన్నారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రాలలో విద్యుత్ లేనివి, చిన్నారులకు సరిపడ ప్లేట్స్ ఉన్నాయా లేవా, ఫర్నీచర్ తదితర వివరాలను మరుసటి సమావేశం నాటికి అందజేయాలన్నారు. అంగన్వాడీ సిబ్బంది, సూపర్వైజర్లు వారు చేయాల్సిన రోజు వారి పనులను ఒక సర్క్యులర్ రూపంలో అందరికీ అర్థం అయ్యేలా సిద్ధం చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో మెనూ ప్రకారమే చిన్నారులకు భోజనం అందజేయాలన్నారు.చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు గాను ఒక సిబ్బందిని కేటాయించాలని, అదే విధంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులకు వచ్చిన కేసుకు సంబంధించి సోషల్ ఇన్వెస్టిగేషన్ రిపోర్టు 48 గంటల్లో గ్రామ సచివాలయ సిబ్బంది, మహిళ పోలీసులు ఇచ్చే విధంగా ఒక సర్క్యులర్ సిద్ధం చేయాలని ఐసిడిఎస్ పిడి ని కలెక్టర్ ఆదేశించారు. సమావేశ అనంతరం ఆడపిల్లలను కాపాడుకుందాం, బాల్య వివాహాల నిరోధక చట్టం 2006కు సంబంధించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుబేదా బేగం, ఐసిడిఎస్ పిడి ఉమామహేశ్వరి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, సిడిపివోలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు లోకాయుక్తలో వైసీపీ అక్రమాల అధారాలను అందజేత



**కర్నూలు న్యూసిటి, జూన్ 7, ప్రభాతవార్త ః** అనకాపల్లిలోని రిజర్వు ఫారెస్టులోని ఏప్రిల్ 12వ తేది రాత్రంతా వైసీపీ నాయకులు ట్రాక్టర్లు, ప్రొక్కులైన్లు పెట్టి విలువైన రంగు రాళ్ళను తొవ్వేసి దోచుకున్నారని ఈఘటనపై ఫారెస్టు అధికారులకు, పోలీస్‌శాఖ వారికి ఫిర్యాదు చేసినా కూడ ఎటువంటి ఉపయోగం లేనందుకు కర్నూలులోని లోకాయుక్తలో పూర్తి అధారాలని బుధవారం జడ్జీకి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి, బిసి నేత చింతకాయల అయ్యన్న పాత్రుడు, మాజీ ఎమ్మెల్సీ కె ఇ ప్రభాకర్, ఐటిడిపి జిల్లా అధ్యక్షులు తిలక్ గట్టు, లీగల్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ భట్‌లు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాల గవర్నమెంట్ ప్లీడర్‌గా రాజుమూరి ఆనందరావు

**- చట్టపరిధిలోని సివిల్ కేసులకు న్యాయం చేస్తా**



**నంద్యాల క్రైం, జూన్ 7, ప్రభాతవార్త ః** ఉమ్మడి జిల్లాల గవర్నమెంటు ప్లీడర్‌గా రాజుమూరి ఆనందరావును నియమిస్తు రాష్ట్ర ప్రభుత్వం తాజగా ఉత్తర్వులు జారీచేసింది. కొత్తపల్లి మండలం దుద్యాల గ్రామానికి చెందిన ఇయన డిగ్రీ ఉస్మానియా కళాశాల కర్నూలు, పిజి ఎస్‌వి యూనివర్శిటి తిరుపతి, లా ఎస్‌కే యూనివర్శిటిలో న్యాయవాదిగా చదివారు .ప్రభుత్వం సామాజిక న్యాయం పాటిస్తు మొదటగా దళిత కుటుంబానికి చెందిన ఆనందరావుకు గవర్నమెంటు పీ ్లడర్‌గా అపాయింట్‌మెంటు ఇచ్చింది. వైసీపీ పాలనలో దళితులకు పెద్దపీట వేసింది. 1991 నుంచి 1995 కె గోవిందరెడ్డి దగ్గర ప్రాక్టీస్ చేశారు. జూనియర్ వృత్తి నైపుణ్యాన్ని మొదలుపెట్టారు. అటుతరువాత 1995లో కర్నూలులో చేరి ఎ రామసుబ్బారెడ్డి దగ్గర జూనియర్ లాయర్‌గా ప్రాక్టీస్ ప్రారంభించారు. రెండు సార్లు జడ్జీ పోస్టులకు ఇంటర్వ్యూ వరుకు వెళ్లారు. న్యాయవాది ప్రాక్టీస్ మొదలుపెట్టారు. సీనియర్ న్యాయవాది, సౌమ్యుడు, పేరున్న ఆనందరావు గవర్నమెంటు ప్లీడర్ జిపిగా ఎన్నిక కావడంతో ఉమ్మడి జిల్లాల్లో ఆయన ప్రభుత్వం తరుపున సివిల్ కేసులు వాధించనున్నారు. ఈనేపధ్యంలో ఆనందరావు మాట్లాడుతూ చట్టపరిధిలోని సివిల్ కేసులకు న్యాయంచేస్తానని ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా ధర్మం న్యాయాన్ని పరిరక్షిస్తానని అయన తెలిపారు. ఈసందర బ్ంగా పలు సీనియర్ న్యాయవాదులు అసోసియేషన్ బార్ కొందరు న్యాయవాదులు ప్రత్యేకంగా అభినందించారు.

## బస్సు సర్వీసులు పెంచండి

**మిడుతూరు, జూన్07, ప్రభాతవార్త ;** నందికొట్కూరు, నంద్యాలకు వెళ్లే బస్సు సర్వీసులను పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు. ప్రస్తుతం అరగంటకు ఒక బస్సు సర్వీసు ఉన్నా ప్రయాణికులు కూర్చోవడానికి కాదు నిలబడడానికి వీలు లేని రద్దీ ప్రయాణం కొనసాగుతుంది. నంద్యాల జిల్లా కేంద్రమైనందున ప్రజల రాకపోకలు అధికమవడంతో ప్రస్తుత బస్సు సర్వీసులు చాలడంలేదని కనీసం 20 నిమిషాలకు ఒక బస్సు సర్వీసును నడిపితే ప్రయాణికుల ఇబ్బంది కొంత తీరే అవకాశం ఉంది. గడివేముల మండలం నంద్యాల మధ్య గ్రామాలు అధికంగా ఉండంతో నంద్యాల నుంచి నందికొట్కూరుకు బయలుదేరే బస్సు సర్వీసులో ఒక్కొక్క బస్సులో దాదాపు 150 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్న పరిస్థితి ఉంది. అంతేగాకుండా మహిళలు, పిల్లలు, గర్భవతులు, రద్దీగా ఉండే బస్సుల్లో ప్రయాణించలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం బస్సు సర్వీసులు సక్రమంగా నడుస్తున్నందున ఏదైనా ఒక బస్సు నిలబడిపోతే ఆ ప్రభావం మిగతా బస్సులపై పడి గంట వరకు బస్సు కోసం ప్రయాణణకులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉంది. ప్రజల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసును పెంచాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు కోరుతున్నారు.

## వసతి గృహాల్లో నూతన మెనూ ప్రకారం భోజనం - జిల్లా కలెక్టర్ డా.జి.సృజన




**కర్నూలు, జూన్ 07, ప్రభాతవార్త :** వసతి గృహాల్లో తప్పనిసరిగా నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందచేయాలని సంక్షేమ వసతి గృహాల అధికారులను కలెక్టర్ డా.జి.సృజన ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయంలో సంక్షేమ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అని వసతి గృహాల్లో 100 శాతం అడ్మిషన్స్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. అదే విధంగా వసతి గృహాల్లో తక్షణ మరమ్మత్తులు చేయాల్సిన ఎస్టిమేషన్స్ గురించి అడిగి తెలుసుకొని అందుకు సంబంధించిన శాంక్షన్ కొరకు రేపటి లోపు ఫైల్ సర్క్యులేట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వసతి గృహాల్లో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నామని సాంఘిక సంక్షేమ అధికారి కలెక్టర్ కి తెలపగా, వాటితో పాటు వారానికి ఒక రోజు ప్రతి వసతి గృహంలో నైపుణ్య ఆధారిత కార్యక్రమాలు చేయించేలా చూడాలన్నారు. పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు అయితే నైపుణ్య ఆధారిత కార్యక్రమాలు, ప్రీ మెట్రిక్ విద్యార్థులకు అయితే వకృత్వ పోటీలు, క్విజ్, స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసెస్ ఇతర కార్యక్రమాల మీద కూడా శిక్షణ ఇవ్వాలని అందుకు సంబంధించిన రిసోర్స్ పర్సన్స్ ని ఐడెంటిఫై చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ సబిహా పర్వీన్, ఇంఛార్జి బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ మినీ మేనిఫెస్టోను ప్రజలు ఆశీర్వదించండి

**- వైసీపీ ప్రభుత్వంలో ఆదోని నియోజకవర్గంలో అభివృద్ధి లేదు**

**- 2024లో అధిష్టానం ఆదేశిస్తే ఆదోని గడ్డ నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తా ; గుడిసె కృష్ణమ్మ**



**ఆదోనిటౌన్, జూన్07, ప్రభాతవార్త ;** టీడీపీ మినీ మేనిఫెస్టోను ప్రజలు ఆశీర్వదించాలని, 2024లో అధిష్టానం ఆదేశిస్తే ఆదోని గడ్డ నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తానని టీడీపీ నాయకురాలు గుడిసె కృష్ణమ్మ అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవలే ఒక అబ్బాయికి తేలు కుట్టి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువస్తే సరైన వైద్యం అందించలేక ఆ పిల్లవాడు ప్రాణాలు పోయిన దుర్భర పరిస్థితి నెలకొందన్నారు. స్వయానా స్థానిక ఎమ్మెల్యే సాంప్రరరసాద్‌రెడ్డి ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా ఉన్నా సరైన వైద్యం అందలేదంటే ఈ ప్రభుత్వానిక్ప్రరరజలపై ఎంతవరకు చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు.ప్రరరజలకు అందాల్సింది విద్య, వైద్యం అదే లేకపోతే ప్రజలకు ఏమి చేసినా లాభం లేదన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో గర్భిణీలకు స్కానింగ్ చేసుకుంటామంటే ప్రయివేట్ ఆస్పత్రికి రెఫర్ చేస్తున్నారన్ననరు. ఇది ఎంతవరకు కరెక్ట్‌అనేది ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. అదేవిధంగా గత ఆరు నెలల క్రితం ముస్లీంలకు ఇచ్చిన షాదీఖానాకు ఇంతవరకు ఒక రూపాయి కూడా విడుదల కాలేదన్నారు. నిరంతరం ప్రజల కోసం పరితపించే ఏకైక వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అని చెప్పారు. మినీ మేనిఫెస్టో చూడండి.... టీడీపీని ఆశీర్వదించాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. నాలుగున్నర సంవత్సరాల్లో ప్రత్యేక హోదా గురించి ఊసే లేదన్నారు. మా టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రత్యేకహోదా గురించి పోరాడి చివరికి బీజేపీతో తెగదింపులు చేసుకొని ఢిల్లీలో హోదా గురించి పోరాడిన ఏకైక వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అని ఆమె చెప్పారు. ఉద్యోగస్థులకు సీపీఎస్ రద్దు చేస్తామని వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. మహిళలకు మద్యపాన నిషేధమని మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డేనని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి కేవలం బటన్ నొక్కుడు మాత్రమే చేస్తారని, ప్రజల సమస్యలు, అభివృద్ధిని మరిచాడన్నారు. టీడీపీ ప్రకటించిన మినీ మేనిఫెస్టో దీపం పథకం కింద యేడాదికి మహిళలకు మూడు సిలిండర్లు, ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన మహిళలకు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం జిల్లాలో ఎక్కడైనా తిరిగేందుకు అవకాశం, యువగళం పథకం కింద యువతకు 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్నారు. నిరుద్యోగ భృతి రూ.3 వేలు, మన రాష్ట్రంలో 70 శాతం ప్రజలు బీసీలు ఉన్నందు వల్ల బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ప్రజలు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర నాయకులు గుడిసె శ్రీరాములు, టీడీపీ సీనియర్ నాయకులు ఫకృద్దీన్, మాజీ ఎంపీపీ మురళి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.